: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

వాఙ్మయ ద్వారము

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వుల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 6 | 06-11-2023 | పుటలు : 4


# నన్నయలో నేషనల్ సౌత్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్



**02.11.23 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డిసెంబర్ 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆల్ ఇండియ సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 - 24 నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. గురువారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ బోర్డ్ సమావేశానికి స్పోర్ట్స్ బోర్డ్ చైర్మన్ వీసీ ఆచార్య కె.పద్మరాజు, ట్రెజరర్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, సెక్రటరీ డా. బి.రామ్ గోపాల్, ప్రిన్సిపాల్స్, ఎక్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ హాజరై 2022-23 స్పోర్ట్స్ బోర్డ్ వార్షిక నివేదికను, 2023-24 స్పోర్ట్స్ ప్రతిపాదన అంశాలను ఆమోదించి అజెండా అంశాలపై చర్చించారు. దీనిలో భాగంగా సౌత్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 - 24 బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ప్రతిష్టాత్మకంగా ఆల్ ఇండియ సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 - 24 ను డిసెంబర్ 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పాండిచేరి, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, గోవా వంటి ప్రాంతాలలోని సుమారు 90 యూనివర్సిటీల నుండి మెన్ టీమ్స్, 80 యూనివర్సిటీ ల నుండి 80 ఉమెన్ టీమ్స ఈ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో తొలిసారిగా నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయ జాతీయ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని తెలియజేసారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ మీటింగ్ లో భాగంగా చర్చించి ఆమోదం తెలిపిన అంశాలను ప్రస్తావించారు. నేషనల్ యూనివర్సిటీ గేమ్స్ లో సత్తాచాటిన కిక్ బాక్సింగ్ లో సిల్వర్ మెడల్ సాధించిన సి.ఆర్.రెడ్డి కళాశాల క్రీడాకారిణి కె.జ్యోతికుమారి, వెయిట్ లిఫ్టింగ్ సిల్వర్ మెడలిస్ట్ బి.ఎస్.డి.విష్ణువర్ధన్, ఉమెన్ కెటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించిన ఎం.దీప నయోమి, స్విమ్మింగ్ బ్రాంజ్ మెడలిస్ట్ ఐడియల్ కాలేజ్ కాకినాడ డి.వెంకటేష్ మరియు క్రికెట్ ఉమెన్ టీమ్ కు అభినందనలు తెలియజేసారు. 2023-24 కు సంబంధించి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల్లో వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, మెన్ అండ్ ఉమెన్ లలో 51 టీమ్స్ ను నేషనల్ యూనివర్సిటీ గేమ్స్ కు పంపిస్తామన్నారు. ఆయా పోటీలలో ప్రతిభకనపరచిన విజేతలకు నగదు బహుమతులను పెంచడానికి ఆమోదం లభించిందన్నారు. అన్ని అనుబంధ కళాశాలల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీని నియమించాలని ఆదేశించారు. విద్యతో పాటు క్రీడలకు ఉన్న ప్రాధన్యతను తెలియజేస్తూ ప్రతీ కళాశాల క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేసారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ అన్ని కళాశాలలు క్రీడా సమయాలను కేటాయించి విద్యార్థులను క్రీడల వైపు నడిపించాలని తద్వారా శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఫలితంగా విద్యలోను మంచి ఫలితాలను వస్తాయని, ఆరోగ్యవంతులైన యువత దేశానికి ఎంతో అవసరమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ ట్రెజరర్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, సెక్రటరీ డా. బి.రామ్ గోపాల్, ప్రిన్సిపాల్స్. కె.సుబ్బారావు, డి. జ్యోతిర్మయి, పి.విజయనిర్మల, పి.వెంకటేశ్వరరావు, ఎక్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ పి.జాన్సన్, జి.శ్యామ్ కుమార్, కె.శ్రీరమేష్, ఎస్.లింగారెడ్డి, కె.నూకరత్నం, కె.శ్రీనినాసరావు, స్పోర్ట్స్ వాలీడ్ పర్సన్స్ బడేటి వెంకటరామయ్య, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్స్ కె.రామచంద్రరావు, పి.యు.వి.ఎన్.మణింద్ర రావు, పీడీ లు బి.వి.నరసింహరాజు, ఎస్.నతనయేలు, కె.బాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపకులపతి ఉవాచ



విద్యార్థులారా! సరైన మానసిక దృక్పథం ఉన్న మనిషికి తన లక్ష్యం సాధించకుండా ఏదీ ఆపలేదు. ఉన్నత శిఖరాలను సాధించిన వాళ్లకి ఒక అలవాటు ఉంటుంది. వాళ్ళు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారు. ఆ దృష్టితోనే వారి పనులన్నీ పూర్తి చేసుకుంటూ వెళుతూ ఉంటారు. భవిష్యత్తు ప్రణాళిక లేకపోతే సముద్రంలో ఒక దారితెన్నూ లేకుండా ప్రయాణించే ఓడలాగా అవుతుంది. విద్యార్థి జీవితానికి స్పష్టమైన ప్రణాళికలు చాలా అవసరం. అది మీ భవిష్యత్తుకి, మీ జీవితంలో ప్రతి అంశానికి ఆధిపత్యాన్ని, మహోన్నతని కలిగిస్తుంది మీ లక్ష్యాన్ని సమీక్షించుకుంటూ ఉంటుంటే దానికి సంబంధించిన అవకాశాలు మీకు కనిపిస్తూ ఉంటాయి. మీ సాధనతో ఆ అవకాశాలను మీరు అందిపుచ్చుకున్న వారవుతారు. క్రమశిక్షణతో ఉత్సాహభరితమైన విద్యార్థులుగా మీరు ఉన్నప్పుడు మాత్రమే మీ కలలు సాకారమౌతాయి.

ప్రకృతిలో ఒక ముఖ్యమైన సూత్రం ఉంది మీరు దేని మీద అత్యంత శ్రద్ధను, దృష్టిని నిలుపుతారో అది నిజంగా అయితీరుతుంది. అందుకని ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోండి. దానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయండి. కార్యరంగంలో అకుంఠితమైన దీక్షతో మీరు ముందుకు వెళ్ళండి. ప్రతిరోజు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మీరు అనుకున్న గమ్యం వైపుకు అడుగులు వేయండి. తప్పనిసరిగా మీరు విజేతలవుతారు. మీ చదువులు ఈ సమాజానికి ఉపయోగపడతాయి. అలా ఉపయోగపడే వ్యక్తులుగా మీరు కావాలన్నదే నా ఆకాంక్ష!

ఆచార్య కె.పద్మరాజు

# 100 దేశాల్లో శాంతి సద్భావన యాత్ర

**03.11.23 (మీడియాసెల్)**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం "తానా" వంద తెలుగు సంఘాల ఆధ్వర్యంలో చిగురుమళ్ళ శ్రీనివాస్ సారధ్యంలో ప్రపంచంలోని వంద దేశాల్లో "శాంతి సద్భావన యాత్ర " నవంబర్ తొమ్మిదో తేదిన బోట్స్ వానా, ఆఫ్రికా లో ప్రారంభమవుతుందని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీలో తెలుగు శాఖ మరియు ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ సమక్షంలో బ్రోచర్ ను ఆవిష్కరించారు. ప్రపంచంలో శాంతి కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శత శతక కవి చిగురుమళ్ళ శ్రీనివాస్, ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా వారికి, తానా అధ్యక్షుడు శృంగారపు నిరంజన్, వందే విశ్వ మాతరమ్ చైర్మన్ తాళ్లూరు జయ శేఖర్ లను వీసీ పద్మరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అద్దంకి రాజా, తెలుగుశాఖ అధ్యాపకులు డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్, డా.తలారివాసు, డా.టి.సత్యనారాయణ, డా.డి.లక్ష్మీనరసమ్మ, పి.ఆర్.ఓ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ఆచార్య కె.పద్మరాజు

# సంపాదకీయం



## ప్రశ్నిస్తే...?!

ఎందుకు? అన్న ప్రశ్న నాకు నేర్పినందుకు నాన్నకు అంకితం! అని రాశారు త్రిపురనేని గోపీచంద్ అసమర్థుని జీవయాత్ర నవల మొదటి పేజీలో. ప్రశ్నిస్తే జవాబు వస్తుంది. ప్రశ్నించాలి కదా! జంగిల్ బుక్ రాసిన రూడ్యార్డ్ కిప్లింగ్ కి నోబెల్ పురస్కారం వచ్చినప్పుడు ఇంటర్వ్యూ చేస్తూ మీ విజయానికి కారణం అని అడిగారు. నాకు విశ్వాసపాత్రులైన ఆరుగురు మిత్రులున్నారు.వారి వల్లనే నేను ఈ విజయాన్ని సాధించగలిగానన్నారు. ఎవరని అడిగారు...ఎవరు? ఏమిటి? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? ఎలా? ఇది ఆయన సమాధానం. ప్రశ్నిస్తే సమాధానం లభిస్తుంది.

ఇప్పుడు నేను ఏం చేయాలని ప్రశ్నించాడు అర్జునుడు.ఆ ప్రశ్న మనకు భగవద్గీతనిచ్చింది. ఇది ఎందుకు కిందపడింది పైకి వెళ్లొచ్చుగా? ఇదో ప్రశ్న. అది న్యూటన్ శాస్త్రవేత్త అవటానికి కారణమైంది.ఆశ్రమం లోపలి నుండి ఎవరూ? వశిష్టుని ప్రశ్న. నేను! శ్రీరాముని జవాబు. నేనంటే? మళ్ళీ ప్రశ్న. అది తెలుసుకుందామనే వచ్చానన్నాడు శ్రీరాముడు. నేనంటే ఏంటనే విషయాన్ని తెలుసుకునే పనిలో ఉన్నాను. నాకు తెలిసిన తర్వాత వివరిస్తానన్నాడు వశిష్ఠుడు. అదొక అన్వేషణ.ప్రశ్నిస్తే... జవాబు వెతికే పని ఏర్పడుతుంది.

నీ చేతులేవి? నీ బొజ్జేది? నీ ముక్కేది? చెవులేవి? అని చిన్న పిల్లల్ని ప్రశ్నిస్తుంటే వాళ్ళు చూపిస్తూ సమాధానం ఇస్తారు. పెద్దోళ్ళు అమ్మో! చాలా తెలివితేటలని మురిసిపోతుంటారు. కొద్ది ఎదిగిన తర్వాత వాళ్లు ఇదేంటి? అదేంటి? అది ఎందుకు? అని ప్రశ్నిస్తుంటే తల్లిదండ్రులు మొదట్లో సమాధానాలిస్తారు కానీ ఎదిగేకొద్దీ ఆ ప్రశ్నల పరంపర తీవ్రస్థాయిలోకి మారిపోతుంటుంది. చెప్పింది చెయ్యి అనవసరమైన ప్రశ్నలు వేయకు! ప్రశ్నముందు తర్వాత నువ్వు పుట్టావు. యక్ష ప్రశ్నలు ఆపింక. మా అమ్మాయి పెద్ద క్వశ్చన్ బ్యాంక్ అండి బాబు. జవాబు చెప్పలేక చచ్చిపోతున్నాం!అంటారు.

పిల్లలు కుటుంబంతో,ప్రకృతితో మమేకమైనప్పుడు,సమాజంలో తాను భాగస్వామ్యం అయినప్పుడు ప్రశ్నల పరంపర పెరిగిపోతుంది.నోర్మూయ్ అన్నారా... ప్రశ్న సమాధి అయిపోతుంది. అడిగావా! ఇంకా అడగలేదేంటనుకున్నాను!అని టీచర్ అన్నారంటే తరగతి గదిలో సిగ్గు పడిన విద్యార్థిలో ప్రశ్న చచ్చిపోతుంది. మాతృభాషలో అడగాలనుకున్న ప్రశ్నను తనకు రాని భాషలో తర్జుమా చేయలేనప్పుడు కూడా ప్రశ్న చచ్చిపోతుంది.

ప్రశ్నిస్తున్నారంటే బాగా ఆలోచిస్తున్నారని అర్థం. ప్రశ్నించటం జ్ఞానం.వెలుతురులోకి ప్రయాణించటం. జిజ్ఞాస అంటే అదే. పరిశోధనల వైపునకు దారి చూపే మార్గం. అది ఏ రంగమైనా. ప్రశ్నించే నైపుణ్యం నేర్పించటం బోధనలో ఒక భాగం కూడా. విద్యార్థి ప్రశ్నిస్తున్నాడంటే జీవితం మలుపు తిరిగే పనిలో ఉందని అర్థం.

ప్రశ్న చిన్న తాళంచెవి. పెద్ద ద్వారాన్ని తెరచి భవంతిలోకి ప్రవేశాన్ని కలిగిస్తుంది. కాబట్టి ప్లీజ్... పిల్లల్ని, విద్యార్థుల్ని ప్రశ్నించనివ్వండి!

# నన్నయభారతికి గ్రంథ బహూకరణ



ప్రముఖ న్యాయవాది పుస్తక పఠన ప్రియులు, సాంఘిక, సామాజిక, సేవా తత్పరులు కీ.శే. ఎస్.ఆర్కె.హనుమంతరావు గారి జ్ఞాపకార్థం అమెరికాలో స్థిరపడిన ఆయన కుమార్తె టాక్స్ కన్సల్టెంట్ శ్రీమతి లక్ష్మీ గోపీచంద్ విశేష పరిజ్ఞానాన్ని సామాజిక చైతన్యాన్ని పెంపొందించేదుకు యువతకు ఉప యుక్తంగా ఉండే 70 పుస్తకాలను అదికవి నన్నయ విశ్వవిద్యాలయం లోని నన్నయ భారతి కి బహూకరిస్తూ స్పృహ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సుంకర నాగేంద్ర కిషోర్, కార్యదర్శి ఎస్ రాజేష్ కన్నా ఆయన సతీమణి విజయశ్రీ, స్పృహ సైకాలజిస్ట్ నాని బాబు తదితరులకు అందించారు. వందలాదిమంది లాయర్లకు ప్రతిభాపాటవాలు క్రమశిక్షణతో తర్ఫీదును అందించి పలు ఉన్నత స్థాయిలలో న్యాయమూర్తులుగా ఆయా రంగాల్లో ఖ్యాతిగాంచిన వ్యక్తులుగా తీర్చిదిద్దిన స్ఫూర్తి ప్రదాత ఎస్.ఆర్కే.హనుమంతరావు గొప్పతనాన్ని ఈ సందర్భంగా స్పృహ అధ్యక్షులు నాగేందర్ కిషోర్ కొనియాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హనుమంతరావు గారు తన వృత్తిలో రాణిస్తూ నిరంతర జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనం చేస్తూ తాను చదివిన పుస్తకాల్లోని అంశాలను విజ్ఞానాన్ని పలువురితో పంచుకొని బంధువులు స్నేహితులు యువకులకు పుస్తకాలు బహుకరించే వారని నాగేంద్ర కిషోర్ అన్నారు. సమకాలీన సామాజిక, సాంఘిక సమస్యలు వాటి పరిష్కారాలకు న్యాయపరమైన విశ్లేషణతో కూడిన సలహాలను అందిస్తూ వాటిని ఆచరణలో పెట్టించేవారు.నన్నయ భారతికి విలువైన గ్రంథాలను అందించిన శ్రీమతి లక్ష్మీ గోపీచంద్ కు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.పద్మరాజు,రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ అభినందనలు తెలియజేశారు.నన్నయభారతి కో ఆర్డినేటర్ డా.తలారి వాసు స్పృహ అలుమ్ని కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌కు నన్నయ విద్యార్థులు ఎంపిక



ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న వీసీ

వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్. ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ కు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి ఐదుగురు విద్యార్థినిలు ఎంపికయ్యారని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. సోమవారం యూనివర్సిటీలోని వీసీ పద్మరాజు ప్రీ రిపబ్లిక్ డే పెరెడ్ క్యాంప్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించి వివరాలను తెలియజేసారు. ఇటీవల విశ్వవిద్యాలయ స్థాయిలో జరిగిన ప్రీ రిపబ్లిక్ డే పెరెడ్ ఉమెన్ క్యాంప్ లో ప్రతిభ కనపరచిన ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసారని, వీరిని కె.ఎల్.యూనివర్సిటీ విజయవాడలో వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్. ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ కు పంపిస్తున్నామని తెలిపారు. వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్. ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ కు డి.నిస్సి ప్రియాంక ఆదిత్య డిగ్రీ కాలేజ్ కాకినాడ, టి.అపరంజిత ఐడిఎల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాకినాడ, కె.తరుణి ఆదిత్య డిగ్రీ కాలేజ్ తుని, ఇ. గీతికా దేవి ఎస్.కె.ఎస్.డి. మహిళ కళాశాల తణుకు, ఆర్. నాగేశ్వరి ఆదిత్య డిగ్రీ కాలేజ్ రాజమండ్రి విద్యార్థులు ఎంపికయ్యారని తెలియజేసారు. పది రోజుల పాటు జరిగే ఈ క్యాంప్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జనవరి 1 నుంచి 31 తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపు లో పాల్గొంటారని చెప్పారు. రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ లో విద్యార్థులు చక్కని ప్రతిభ కనపరచి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఖ్యాతిని ప్రసరింపజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు మరియు ఆయా కళాశాలల ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎన్.ఎస్.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ క్యాంపస్‌లో విజిలెన్స్ అవేర్నెస్ వీక్




ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ మరియు ఓఎన్జిసి కాకినాడ అసెట్ సంయుక్తంగా విజిలెన్స్ అవేర్నెస్ వీక్ 2023 బుధవారం ఎం ఎస్ ఎన్ క్యాంపస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ .ప్రశాంతిశ్రీ అధ్యక్షత వహించగా, విశ్రాంత డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అధికారి శ్రీ మేడపాటి వీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా మరియు ఓఎన్జిసి అధికారులు కె సునీల్ కుమార్– జి ఎం హెచ్ ఆర్, కే సోమశేఖర్ –సిజిఎం విజిలెన్స్, పి రాజేష్–సీనియర్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ అతిథులుగా పాల్గొన్నారు. తొలుత దీపారాధన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత, ముఖ్య అతిథి శ్రీ వీరరెడ్డి మాట్లాడుతూ " భారతదేశంలో గాని ఇతర అభివృద్ధి చెందుతున్న లేదా అభివృద్ధి చెందని దేశంలో గాని ముఖ్యంగా దేశ అభివృద్ధిని అడ్డుకునే వాటిలో ముందుండేది అవినీతి అనే అంశం ఇది ఇప్పటికీ చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి వరకు దశలవారీగా వ్యాపించి ఉంది ఇలా ఉన్న అవినీతి ని అడ్డుకోవడం ఒక్క యువతకే సాధ్యం అని ఇలాంటి సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఓఎన్జిసి అధికార బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు అని భారత పౌరులుగా మనం అవినీతిని అడ్డుకొని దేశ అభివృద్ధిలో తమ వంతు కృషిని అందించవలసిందిగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పిదప ఓఎన్జిసి అధికారి సునీల్ కుమార్ అతిథులు అధ్యాపకులు మరియు విద్యార్థులచే విజిలెన్స్ అవేర్నెస్ ప్లెడ్జ్ ను చదివించారు తరువాత వ్యాసరచన, స్లోగన్ రైటింగ్, స్పీచ్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు ఓఎన్జిసి అధికారులు మరియు క్యాంపస్ అధ్యాపకులు బహుమతి ప్రదానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డా. ఎం శ్రీరామరాజు, డా. అజయ్ రతన్, డా. స్టీఫెన్, డా.హారిక, మహమ్మద్ నదీమ్, డా.హరిబాబు, డా.గోపి, డా.అనిల అంబిక, డా.మధుకుమార్, డా.విజయలక్ష్మి, రాధా మాధవి, మణికంఠేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఈ నెల మూడవ తారీకు ఉదయం 6 గంటలకి భవాని కాస్టింగ్ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి ప్రారంభం అయ్యే విజిలెన్స్ అవేర్నెస్ వాకతాన్ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విద్యార్థులను ఓఎన్జిసి అధికారులు కోరారు.

# కరెంట్ అఫైర్స్

1) ఇటీవలి నివేదిక ప్రకారం, తాబేలు / హార్డ్-షెల్ తాబేలు అక్రమ రవాణాలో అత్యంత కేంద్ర నోడ్‌గా ఏ నగరం ఉద్భవించింది....
Ans:చెన్నై

2)"పెరల్ ఆఫ్ ది సిల్క్ రోడ్" అని ఏ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం పేరు పెట్టబడింది....
Ans:తాష్కెంట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్

3)టగ్ బోట్‌లు మరియు రెస్క్యూ వెసెల్‌తో సహా పలు ఇన్‌ల్యాండ్ వాటర్ వెసెల్‌లను ఇటీవల ఎక్కడ ప్రారంభించారు....
Ans: అస్సాం

4)భారతదేశంలో ఎలక్టోరల్ బాండ్ల అధీకృత అమ్మకందారు ఎవరు.....
Ans:SBI

5)భారతదేశం ఇటీవల ఏ దేశంతో 'సామాజిక భద్రతా ఒప్పందం'పై సంతకం చేసింది.....
Ans: అర్జెంటీనా

6)ఇటీవల వార్తల్లో ఉన్న "డ్రాకోనిడ్" అనే పదం బిబికి సంబంధించినది.....
Ans: ఉల్కాపాతం

7)ఇటీవలి అధ్యయనం ప్రకారం, ఏ జాతి ఏటా 140 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తుంది.....
Ans: వానపాములను ఒక దేశంగా పరిగణించినట్లయితే , రష్యాతో పోలిస్తే ప్రపంచ ఆహార ఉత్పత్తిలో సమానమైన పాత్రను పోషిస్తాయని, ఏటా దాదాపు 140 మిలియన్ టన్నుల ఆహారాన్ని అందిస్తున్నాయని ఇటీవలి అధ్యయనం హైలైట్ చేసింది.

8)'యశస్విని' అనేది ఏ సంస్థకు చెందిన మహిళా బైకర్ల సమూహం.....
Ans: CRPF

9)ఉత్తరప్రదేశ్‌లోని ఏ వన్యప్రాణుల అభయారణ్యంలో గంగా డాల్ఫిన్‌ల తాజా గణన జరిగింది....
Ans:హస్తినాపూర్ వన్యప్రాణుల అభయారణ్యం

10) R21/Matrix-M, ఇటీవల WHO ఆమోదించబడింది, ఇది ఏ వ్యాధికి వ్యతిరేకంగా వ్యాక్సిన్....
Ans: మలేరియా

11) వార్తల్లో కనిపించిన iTEK న్యూక్లియస్', ఐటీ టవర్ ఏ నగరంలో నిర్మించబడింది....
Ans: హైదరాబాద్

12)దాదాపు నాలుగు దశాబ్దాల విరామం తర్వాత భారతదేశం ఏ దేశంతో తన ప్రయాణీకుల ఫెర్రీ సర్వీసును పునఃప్రారంభించింది.....
Ans: శ్రీలంక

13)అబోరిజినల్ మరియు టోర్రెస్ స్ట్రెయిట్ ద్వీపవాసులు' ఏ దేశానికి చెందిన స్థానిక పౌరులు....
Ans: ఆస్ట్రేలియా

14)ఏ ఈశాన్య రాష్ట్రం తన మొదటి జిల్లా-స్థాయి పేపర్‌లెస్ ఇ-ఆఫీస్ వ్యవస్థను ప్రారంభించింది.....
Ans: త్రిపుర

15) వరల్డ్ స్కిల్స్ ప్రోగ్రామ్‌కు పూర్వగామిగా నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ప్రోగ్రామ్ పేరు ఏమిటి.....
Ans:భారతదేశ నైపుణ్యాలు 2023-24

16) ఏ రాష్ట్రం/UT 'డౌట్ క్లియరెన్స్ బాట్' AI ఆధారిత అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది....
Ans: ఆంధ్రప్రదేశ్

17) వార్తల్లో కనిపించే 'ఆరట్టు' పండుగ ఏ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందింది....
Ans:: కేరళ

18)'అప్నా చంద్రయాన్ పోర్టల్'ను ప్రారంభించిన కేంద్ర మంత్రిత్వ శాఖ ఏది.....
Ans:: విద్యా మంత్రిత్వ శాఖ

19)కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ప్రారంభించిన పత్తి బ్రాండ్ పేరు ఏమిటి....
Ans: కస్తూరి కాటన్ భారత్

20) ఇటీవలి అధ్యయనం ప్రకారం, ఏ ఖగోళ శరీరం యొక్క వయస్సు కనీసం 4.46 బిలియన్ సంవత్సరాలుగా తిరిగి లెక్కించబడింది.....
Ans: చంద్రుడు

21)మహిళా వివక్షకు వ్యతిరేకంగా మహిళల భారీ సమ్మెను ఏ స్కాండినేవియన్ దేశం చూసింది....
Ans: ఐస్లాండ్




22)సెమీకండక్టర్ సప్లై చైన్ పార్టనర్‌షిప్‌లో భారతదేశం ఏ దేశంతో కలిసి పనిచేస్తుంది....
Ans: జపాన్

23) అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 10000-ప్లస్ పరుగులు చేసిన వారిలో 50 కంటే ఎక్కువ సగటు ఉన్న క్రికెటర్ ఎవరు....
Ans: విరాట్ కోహ్లీ

24) ఇటీవల ప్రారంభించిన 'ఆపరేషన్ శేష', అక్రమ వ్యాపారాన్ని అరికట్టడం లక్ష్యంగా పెట్టుకుంది....
Ans:: కలప

25)మొదటిసారిగా అంటార్కిటిక్ ప్రాంతంలో ఏ వ్యాధిని శాస్త్రవేత్తలు కనుగొన్నారు.....
Ans: ఏవియన్ ఫ్లూ

- డా.శ్రీధర్


# నన్నయలో మేరా మట్టి మేరా దేశ్, ఫిట్ ఇండియా ప్రోగ్రామ్స్




మేరా మట్టి మేరా దేశ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ సుధాకర్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ 1,2 యూనిట్స్ ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్ ప్రోగ్రామ్ ను, ఫిట్ ఇండియా స్వచ్ఛత ఫ్రీడమ్ రన్ ను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశం కోసం అమరులైన వీరులను స్మరించుకుంటూ మేరా మట్టి మేరా దేశ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో దేశభక్తిని నిపుతాయని అన్నారు. ఫిట్ ఇండియా స్వచ్ఛత ఫ్రీడమ్ రన్ వంటి కార్యక్రమాలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయన్నారు. విశ్వవిద్యాలయ స్థాయిలో వీసీ ఆచార్య కె.పద్మరాజు ఈ ప్రోగ్రామ్స్ ను ప్రారంభించారని ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని 290 ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేసారు. విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. తరువాత జెండా ఊపి ఫిట్ ఇండియా స్వచ్ఛత ఫ్రీడమ్ రన్ ను ప్రారంభించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఫిట్ ఇండియా స్వచ్ఛత ఫ్రీడమ్ రన్ నినాదాలు చేస్తూ చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎ.ఎం.శిరీష, డా.డి.అప్పలరాజు, పీడీ డా.మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచిమాట



ఒక ఇటాలియన్ శిల్పి ఐస్ బ్లాక్స్ తో మానవ ఆకృతులను తయారు చేసి ప్రదర్శనను నిర్వహించారు ఆయన చెప్పాలనుకున్నదేంటో తెలుసా? జీవితం చిన్నది. కరిగిపోయే ముందే జీవితాన్ని ఆస్వాదించండి..!!

# నన్నయలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వీసీ పద్మరాజు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ ను ఆదర్శంగా తీసుకొని ఐక్యత భావంతో మెలగాలని అన్నారు. బారిష్టర్ పట్టా పుచ్చుకొని ఇంగ్లాండ్ నుంచి తిరిగి వచ్చిన పటేల్ దేశంలో జరుగుతున్న భారత జాతీయోద్యమ ప్రభావానికి లోనైనారని, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మొదలైన ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం విశేష కృషి చేసిన పటేల్ కు స్వాతంత్ర్యానంతరం ముఖ్యమైన పదవులు లభించాయని. నెహ్రూ మంత్రిమండలిలో హోంమంత్రిగాను, ఉప ప్రధాన మంత్రిగాను సేవలందించారని తెలిపారు. చిన్నభిన్నంగా ఉన్న రాజ సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఏక భారతదేశంగా తీర్చిదిద్దిన మహానాయకుడు పటేల్ అని కొనియాడారు. దీనికి నిదర్శనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకత్వ చిహ్నాన్ని నర్మదా నది తీరంలో ఏర్పాటు చేసారని చెప్పారు. నేడు జాతీయ ఐక్యత దినోత్సవంగా పటేల్ జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ఉక్కు మనిషిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి అందించిన సేవలను ప్రస్తావించారు. ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య వై. శ్రీనివాసరావు జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. నా దేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు భద్రతను కాపాడడానికి నాకు నేనుగా అంకితమవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నానని, ఇదే సందేశాన్ని నా తోటి దేశస్థులతో పంచుకుని, వ్యాప్తి చేయడానికి కృషి చేస్తాను.. సర్దార్ వల్లభాయ్ పటేల్ దూరదృష్టి వలన, వారు చేపట్టిన చర్యల తో సాధ్యమైన నా దేశ ఏకత్వము స్ఫూర్తితో నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నానని, ఈ సందర్భంగా నా దేశం యొక్క అంతర్గత భద్రతను కాపాడడానికి నా స్వీయ సహకారం అందించాలని మనసా, వాచా, కర్మణా నిశ్చయించుకున్నానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# కాకినాడ క్యాంపస్‌లో రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రామ్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సూచనల మేరకు జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రామ్ ను ఎంఎస్ఎన్ క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతిశ్రీ జండా ఊపి ప్రారంభించారు. దీంతోపాటు యూనిటీ ప్లెడ్జ్ ను విద్యార్థులచే ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం శ్రీదేవి చదివించారు. పిదప పోస్టర్ ప్రజెంటేషన్, స్పీచ్ కాంపిటీషన్ లో పాల్గొనిన విద్యార్థులకు బహుమతి ప్రధానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. డి అజయ్ రతన్, డా. హారిక, డా.అప్పారావు, రాధా మాధవి, కే వరప్రసాద్ తదితర బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు యూనిటీ రన్ లో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# కాకినాడ క్యాంపస్‌లో నాగభూషణం మృతికి సంతాపం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న డా కాశి నాగభూషణం 28-10-2023 తేదీన అకాల మరణానికి చింతిస్తూ ఏర్పాటుచేసిన సంతాప సభలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్, ప్రిన్సిపాల్ డా.పి విజయ నిర్మల, యూనివర్సిటీ ఇంజనీర్ డా. కె నూకరత్నం మరియు ఎం ఎస్ ఎన్ క్యాంపస్ కాకినాడ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ "డాక్టర్ నాగభూషణం క్రీడలకు సంబంధించి ఆంధ్ర యూనివర్సిటీలో






ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వహించినప్పటి నుండి సుపరిచితులు అని, డా.నాగభూణం కబడ్డీ మరియు కోకో క్రీడలకు సంబంధించి ఉమ్మడి తూర్పుగోదావరి మరియు యానం నుండి ఎంతోమంది మెరికల లాంటి క్రీడాకారులను తయారు చేశారు అని. ఈ ఎం ఎస్ ఎన్ క్యాంపస్ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో విలీనమైన తర్వాత 2018లో మరల జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు అట్లాంటి వ్యక్తి 2021 లో క్యాన్సర్ సోకిన తర్వాత దాని చికిత్స అనంతరం కోలువడం జరిగింది అప్పటినుండి శరీరంలో ఏర్పడిన వివిధ మార్పుల వల్ల ఆయన అస్వస్థకు గురై చనిపోవడం నిజంగా చాలా బాధాకరం వారి కుటుంబానికి ఉపకులపతి ప్రొఫెసర్ కె. పద్మ రాజు సందేశాన్ని తెలుపుతూ ప్రగాఢ సంతాపాన్ని మరియు కుటుంబానికి యూనివర్సిటీ ఎల్లవేళలా సహాయకారిగా ఉంటుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం చిన్న కుమారుడు కుషాల్ సాయి మరియు కుటుంబ సభ్యులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని డాక్టర్ కె. నాగభూషణంకు నివాళులు అర్పించారు.




# మౌనం ఒక చిన్న మాటే...కానీ అర్థాలనేకం!

మౌనం ఒక మహామంత్రం
మౌనం ఈ ప్రపంచంలో అత్యుత్తమ ఆయుధం!
శతకోటి సమస్యలకు పరిష్కారం
మౌనం ఒకచోట అర్ధాంగికారమైతే..మరోచోట వ్యాఖ్యానమౌతుంది
మాటలు రాకపోయినా మౌనమే
మనసు విరిగినా మౌనమే
మాట్లాడకుండా ఉండడం కూడా మౌనమే!!
లోలోపల ఏవేవో ఆలోచనలు
ఆలోచనలు లేకుండా మౌనంగా ఉండడం అంత సులభం కాదు
ఎన్నో సమస్యలని మన దగ్గరికి రాకుండా చేసేది మౌనమే!
బదులు దొరకని ప్రశ్నలకు సైతం బదులిచ్చేది మౌనమే!
ప్రేమకు,కోపానికి,ద్వేషానికి సమాధానం కూడా మౌనమే!
అర్థం లేనిది కాదు
ఎన్నో జవాబులను దాచుకున్న మహాసముద్రం మౌనం!!

- బి.సుశాంత్ కుమార్

# నేషనల్ అడ్వెంచర్ ట్రైనింగ్ క్యాంప్ సెలక్షన్స్‌ను ప్రారంభించిన వీసీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ అడ్వెంచర్ ట్రైనింగ్ క్యాంప్ సెలక్షన్స్ ను వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. శుక్రవారం యూనివర్సిటీ క్రీడా మైదానంలో జరిగిన క్యాంపు సెలక్షన్స్ కు విశ్వవిద్యాలయం తో పాటు అనుబంధ కళాశాలల ఎన్.ఎస్.ఎస్ విభాగాల నుంచి 280 మంది వాలటీర్లు హాజరయ్యారు. వీరికి రన్నింగ్, పుషప్స్, పులప్స్, వేగంగా మెట్లు ఎక్కి దిగడం వంటి ఫిజికల్ ఫిట్నెస్ పోటీలను యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం వారు నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలు ప్రారంభించిన వీసీ పద్మరాజు వివరాలు తెలియజేస్తూ భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు అండ్ క్రీడల మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం జాతీయ స్థాయి ప్రసిద్ధ శిక్షణా సంస్థలలో సాహస శిక్షణ పొందేందుకు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్లకు కంటిజెంట్ లీడర్ ల కోసం సాహస శిక్షణా శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నేషనల్ అడ్వెంచర్ ట్రైనింగ్ క్యాంప్ సెలక్షన్స్ ను నిర్వహించామని తెలియజేసారు. దీనిలో ప్రతిభకనపరచిన ఐదుగురు పురుషులను, ఐదుగురు స్త్రీలను ఎంపిక చేసి నేషనల్ అడ్వెంచర్ ట్రైనింగ్ క్యాంప్ కు పంపిస్తామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు విద్యార్థులకు శుభాకాంకలు తెలియజేసి, చక్కని ప్రతిభతో విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in